www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16, ఏప్రిల్ 2025
పేజీలు: 04

- అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు
- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్



## రేషన్‌లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

2

# రాజీవ్ యువ వికాసంలో అర్హులైన లబ్దిదారులకు వేగంగా సేవలందించాలి



### వేసవి నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలి: కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోనీ బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. వేసవి నేపథ్యంలో జిల్లాలోని (1320), హ్యాబిటేషన్స్, మున్సిపల్ పరిధిలలో ప్రజలకు త్రాగునీరు అందిం చుటలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. ఇప్పటికే సూచించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీరు ఇబ్బందులు ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానిక సోర్సులను సమకూర్చుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ప్రతినిత్యం మండలంలోని గ్రామాల స్థితిగతులు, త్రాగునీరు సరఫరా, సానిటేషన్, తనిఖీ చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ తదితర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు, డిఈ లు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శి లతో ప్రజలకు త్రాగునీరు సరఫరాపై సమావేశాలు ఏర్పాటు మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా నిర్వహించాలి

- అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం..
- ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా
- అర్హులు అయినా ప్రతి ఒక్కరు కూడా రేషన్ కార్డు పంపిణీ
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2లో..



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

2వ పేజీలో..





# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా నిర్వహించాలి



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 15:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించలి అని అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులతో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. దానిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీ సన్న బియ్యం పంపిణీ వంటి వాటిలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవి అందజేయడం జరుగుతుంది. ఇంద్రమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుంది దానికి సంబంధించిన విధివిధానాలను సంబంధిత రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ వారి అనుమతు ఇసుక ఉచితంగా సరఫరా చేసుకోవచ్చును.అర్హులైన ప్రతి ఒక్కరు కూడా రేషన్ కార్డులు విడుదలవారీగా పంపిణీ చేయడం జరుగుతుంది ఎవరైనా అర్హత ఉండి రానివారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కూడా ఉంది ఎవరికి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనందరి పైన ఉంది ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మాధవి పంచాయతీ రాజ్ డిఈ, ఏఈలు అన్ని మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వివిధ విభాగాల చైర్మన్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఏప్రిల్ 15:

ఈనెల 27న వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం మంగళవారం తొర్రూరు మండల శివారులోని శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసగించడంలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తాడని,పాలన అందించడంలో చివరి స్థానంలో ఉంటాడని విమర్శించారు. బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఏ ఒక్క హామీని ఆయన నెరవేర్చలేదన్నారు. రైతు బంధు ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని,420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. బ్రోకర్ మాటలు మాట్లాడడం రేవంత్ రెడ్డికి మొదటి నుంచి అలవాటేనని అన్నారు. గతంలో టిడిపిలో ఉన్నప్పుడు ఈ విధంగానే బ్రోకర్ మాటలు మాట్లాడితే మందలించానని గుర్తు చేశారు. సీఎం అయినా ఆయన తీరు లో మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం లేదని,బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే జరిగిన పనులు మాత్రమే రాష్ట్రంలో కనిపిస్తున్నాయన్నారు. నా హాయంలో 100 కోట్లతో మంజూరు చేసిన నిధులు వేరే జిల్లాలకు మళ్ళించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని ఓడిపోతామని భయంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే టిఆర్ఎస్ ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేస్తుందన్నారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే 100 సీట్లు గెలుస్తామన్నారు. ఏ ఎన్నిక వచ్చిన గెలుపు బిఆర్ఎస్ పార్టీ దేనిని, గెలవకుంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. అనేక పోరాటాలతో తెలంగాణ రాష్ట్రం సాధించి అనేక రంగాల్లో రాష్ట్రాన్ని ముందు నిలిపిన కేసీఆర్ పాలన మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈనెల 27న జరిగే రజతోత్సవ సభతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని,ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేలకు తగకుండా తరలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ జీసీసీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, నాయకులు చామకూరి ఐలయ్య, నల్ల మాస ప్రమోద్,కుర్ర శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, అంకూస్,కాలు నాయక్, ఎన్నమనేని శ్రీనివాసరావు,కర్నే నాగరాజు, చకిలేల మణిరాజ్,తూర్పాటి రవి, పేర్ల జంపన్న,రాయిశెట్టి వెంకన్న,మెకానిక్ రాజు, రమేష్ నాయక్,బాలు నాయక్, అశయ్య, సాయిలు,పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులకు వేగంగా సేవలందించాలి

(మొదటిపేజీ తరువాయి..)



చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డివిహెచ్ఓ కిరణ్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, డిఏఓ విజయనిర్మల, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏపిఏంలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:

రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. గోదావరిఖని పెద్దపల్లి జిల్లాలోని తిలక్ నగర్‌లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి జిల్లా పౌర సరఫరాల శాఖ స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిసినది. కావున ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అడవిపందుల దాడితో పంటలకు నష్టం

ఆదిలాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:

ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్క పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతున్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

## సంక్షేమంలో మనమే నంబర్‌వన్

- దేశానికి ఆదర్శంగా పథకాలు:ఎమ్మెల్యే

యాదాద్రి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:

తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆలేరు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. దరణి స్థానంలో భూభారతి తీసుకుని రావడం విప్లవాత్మకమని అన్నారు. సన్నబియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలు పేదలకు వరం లాంటివని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించబోతున్నారన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవాలని నాయకులకు సవాల్ విసిరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన గ్రామాలకు, తండాలకు సైతం బీటీ రోడ్లు నిర్మించామన్నారు.

## పెరుగుతున్న ఎండలతో అప్రమత్తం

కొత్తగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:

జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకో వాలన్నారు. పశుసంవర్ధక, వైద్యశాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకు నేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తల కు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపు రంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సిద్దిపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 15:

రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పెద్ద సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గింజనూ సర్కారే కొంటుందని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలని రైతులకు సూచించారు.

# భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళ వారం తన ఛాంబర్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ లతో భూ భారతి చట్టంపై సమీక్ష నిర్వహించారు.

భూ భారతి చట్టం- 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టంపై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు.ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసే మ్యాప్ తయారు చేయడం జరుగుతుందన్నారు. తహసిల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కొరకు తిరగటం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు.అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకంలో హద్దులతో కూడిన చిత్రపటం ఉంటుందని, భూదాన్ యూనిక్ గుర్తింపు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ధరణిలో పెండింగ్ ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారని తెలియజేశారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ సమస్యల పరిష్కారానికి రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల కల సాకారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 15**

పాలకుర్తి నియోజకవర్గంలోని మాటేడు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎస్సీ కాలని నుండి డప్పు చప్పులతో పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

తదుపరి రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నలమాస. మహేష్, సీనియర్ నాయకులు కల్వకొలను. సురేందర్ రాజు, మహంకాళి.దేవేందర్,మహంకాళి. అశోక్.

పాలాభిషేక అనంతరం సీనియర్ నాయకులు మహంకాళి.దేవేందర్, కల్వకొలను.సురేందర్ రాజు మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం అందరిని సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రజాప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలుమాస మహేష్ . అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహంకాళి అశోక్ మాట్లాడుతూ.30 సంవత్సరాల నుండి అన్న మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు, అవమానాల, త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించి ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసిన తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ 56 కులాలుగా విభజించి మూడు గ్రూపులుగా విభజించారన్నారు. గ్రూప్ 1 లో సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనుకబడిన 15 కులాలను చేర్చి 1శాతం రిజర్వేషన్ కల్పించింది. గ్రూప్-2 లో మాదిగ దాని ఉపకులాలు 18 కులాలను చేర్చి 9 శాతం రిజర్వేషన్ కల్పించింది. గ్రూప్ 3 లో మాల దాని ఉపకులాల 26 కులాలుగా చేర్చి 5 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు.



వర్గీకరణకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం తెలియజేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పల్లా.నరసింహారెడ్డి, మాంకాల. రామయ్య, ఏర్పుల.ఉప్పలయ్య, చంద్రయ్య ,వెంకటయ్య, గురువయ్య, బుజ్జి.వెంకన్న, పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న ,ఐలయ్య, రమేష్,సురేందర్, వీరేష్, బాలకృష్ణ ,ఆశ వర్కర్ నిర్మల, మల్లెపాక.వెంటమ్మ మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య రామాలయానికి బెదిరింపులు- భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు

**నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 15**

ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయోధ్య శ్రీరాముడికి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భద్రత సిబ్బందిని పెంచి పహారా కాస్తున్నారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్ ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా పేర్కొంది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఆలయ పరిసరాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీలను సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

ఈ బెదిరింపు మెయిల్ తమిళనాడు నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై మాట్లాడిన ఓ సీనియర్ పోలీస్ అధికారి, విచారణ చేస్తున్నట్లు తెలిపారు. రాముడి ఆలయానికి ప్రమాదం ఉన్నట్లు ట్రస్ట్కు అనుమానాస్పద మెయిల్ వచ్చినట్లు చెప్పారు. తమిళనాడు నుంచి ఇంగ్లీష్లో మెయిల్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే, అధికారికంగా పోలీసులతో పాటు ట్రస్ట్ ఎలాంటి ప్రకటన చేయలేదు.

**అనేక సార్లు బెదిరింపులు**

కాగా, అంతకుముందు కూడా ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. రామ మందిరాన్ని బాంబులు పెట్టి పేల్చేస్తామంటూ ఖలీస్థానీ ఉగ్రవాది పన్నూ బెదిరించాడు. బిహార్ భగల్పుర్కు చెందిన మక్సూద్ అన్సారీ సైతం %=ఱశ% పెట్టి పేలుస్తానంటూ బెదిరించాడు.

# నడింపల్లి గ్రామంలో శివారులో ఓ వ్యక్తి దారుణ హత్య

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 15**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో కొడుకు చేసిన పనికి ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. నడింపల్లి గ్రామానికి చెందిన వీరయ్య (55) కుమారుడు ఇటీవల అదే గ్రామానికి చెందిన భర్త, ఇద్దరు పిల్లలు ఉన్న మహిళను చిన్న కుమారుడు తీసుకువెళ్లి ఆంధ్రా లోని గురజాలలో ఉన్నారు. విషయాన్ని కనిపెట్టిన ఆ మహిళ కుటుంబీకులు యువకుడిని చితకబాదిన, మహిళను తిరిగి ఇంటికి తీసుకువచ్చారు. ఈ విషయంలో ఆగ్రహంగా ఉన్న మహిళ కుటుంబ సభ్యులు ప్రతీకారం కోసం ఎదురు చూశారు.

ఈ క్రమంలో మంగళవారం వీరయ్య, తన బిడ్డ కుమారుడు పెద్ద కొడుకు వెంకటేష్ ఇద్దరు కలిసి అచ్చంపేట నుంచి నడింపల్లికి బైక్ పై వస్తున్న విషయాన్ని గుర్తించారు. హైదరాబాద్ - అచ్చంపేట ప్రధాన రహదారికి పక్కన ఇటుక బట్టీల వద్ద మాటు వేసిన దుండగులు. కారు తో బైకును ఢీకొట్టారు. వెంటనే బైకుపై ఉన్న వీరయ్య, వెంకటేష్ కళ్లల్లో కారం చల్లి ఆయుధాలతో దాడికి తెగబడ్డారు. అంతటితో ఆగకుండా గొడ్డలితో నరకడంతో వీరయ్య అక్కడికక్కడే మరణించాడు. గాయాల పాలు అయినా మృతుని కుమారుడు వెంకటేష్ తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటనతో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలపై పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచం బిజెపి

-కాంగ్రెస్ పార్టీని నిందిస్తే బిజెపికి నొప్పి పుడుతోంది.

-బిజెపి, కాంగ్రెస్ పార్టీల చీకటి స్నేహం కొనసాగుతోంది.

-పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ ముద్దుబిడ్డ ఎలా అవుతారు.?

-గోపాల్పేట మండల బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ముద్దుబిడ్డ ఎలా అవుతారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం గోపాల్పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి పార్టీ రక్షణ కవచంలా నిలుస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని నిందిస్తే బిజెపికి నొప్పి పుడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీల చీకటి స్నేహం కొనసాగుతోందని చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్ లో జరగబోయే రజతోత్సవ సన్నాహక సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి అండ కేసీఆర్ గులాబీ జెండా అని అన్నారు. పాలమూరు ముద్దుబిడ్డను అని చెప్పుకునే రేవంత్ రెడ్డి కేవలం 600 కోట్లు ఖర్చు పెడితే 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని అన్నారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటులో నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ పార్టీ ఆర్భాటం చేస్తుందన్నారు. మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలంటే ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత తుది నోటిఫికేషన్ ద్వారా గెజిట్ వస్తుందని ఈ నిబంధనలు పాటించకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు శంకుస్థాపన



చేశారని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ ఎంపీపీ సంధ్య తిరుపతయ్య చంద్రశేఖర్ శేఖర్ తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మతిన్ సయ్యద్ జమీల్ సునీల్ వాల్మీకి రాజేష్ గౌడ్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాలాపనలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్

-అరుదైన గౌరవం దక్కించుకున్న పాస్టర్ జిసి పాల్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన పాస్టర్ జిసి పాల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ దక్కించుకున్నారు. డిసెంబర్ లో ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ప్రపంచ స్థాయి మ్యూజిక్ ప్రదర్శనలో కీ బోర్డు వాయిస్ సంగీత కళాకారులు గంట వ్యవధిలోనే 1046 వీడియోలు అప్లోడ్ చేసి ప్రపంచ రికార్డు నిలబెట్టిన బృందంలో జిసి పాల్ ఉండడం గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 14న హైదరాబాద్ లోని హల్లెలూ మ్యూజిక్ స్కూల్ అధినేత పాస్టర్ ఆగస్టిన్ చేతులమీదుగా మెడల్ తో పాటు ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కొత్తకోట పట్టణంలోని క్రిస్టియన్ మిత్రులు, స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇసుక టిప్పర్ల పట్టివేత

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు. సోమవారం అర్ధరాత్రి ఖిల్లా గణపురం మండల కేంద్రంలోని పిల్లి వాగు దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు భారత్ బెంజ్ టిప్పర్లు, ఒక మినీ డీసీఎం, ఇసుకను నింపుతున్న హిటాచ్ వాహనాలను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ గౌడ్ తెలిపారు. అక్రమంగా ఇసుకను నిల్వ చేయడం, సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వివరించారు.



# హిందువులు సనాతన ధర్మాన్ని ఆచరించాలి

-జగద్గురు శ్రీశ్రీ కాంతేంద్ర గురు స్వామి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

హిందువులు ఐక్యతను చాటుతూ సనాతన ధర్మాన్ని ఆచరించాలని జగద్గురు శ్రీశ్రీ కాంతేంద్ర గురు స్వాములు అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని పాత బజార్ శ్రీ దక్షిణ కాశీకాంబ సమేత కమటేశ్వర స్వామి ఆలయ పునః ప్రతిష్ఠ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నూతన ఆలయ ప్రతిష్ఠకు ఆయనను ఆధ్యాత్మిక గురువుగా ఆహ్వానించడంతో ఆయన ఆలయంలో క్రతువు ప్రకారం ప్రత్యేక పూజలు చేసి పునః ప్రతిష్ఠ చేశారు. భక్తులు ఉదయం నుంచి హోమాలు సుప్రభాత సేవ సహస్రనామ పూజలు పంచామృత స్నానం జలాధివాసం క్షీరాదివాసం మంత్రపుష్పం తీర్థ ప్రసాద స్వీకరణ వంటి కార్యక్రమాల్లో పాల్గొని పునీతులయ్యారు. సాయంత్రం స్వాముల ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీకాంబ అమ్మవారి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యం పెంపొంది కాషాయ వర్ణంగా మారింది.

# గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 15

గుడుంబా తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి,ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6 కేసులు నమోదు చేసి 6 మందిని అరెస్టు చేశారు. 40 లీటర్ల నాటు సారా, 410 కిలోల నల్ల బెల్లం, 100 కిలోల పటిక స్వాధీనం చేసుకోవడంతో పాటు 1 స్విఫ్ట్ డిజైర్ కారు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ....సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు నాగేశ్వరరావు,బి.బాలరాజు, జి చంద్రశేఖర్,తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, శంకర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణ కేంద్రంలో షీ టీమ్స్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 15



మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో షీ టీమ్స్ ని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు, జిల్లా గర్ల్స్ నాయకురాలు శ్రీగిరి రేణుక, అన్నారు. తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐ గణేష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని రిక్షా కాలనీ వైపు గర్ల్స్ హాస్టల్స్ పాఠశాలలో ఉండడంవల్ల అబ్బాయిలు నిత్యం అటువైపు తిరుగుతూ విద్యార్థినిలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో సాయంత్రం కాగానే బస్టాండ్ కొచ్చే విద్యార్థినిలను ఆకతాయిలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం షీ టీమ్స్ పకడ్బందీగా అమలు చేస్తామని చెబుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. కావున పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నేటి నుండి పట్టణ కేంద్రంలో ప్రత్యేక పెట్రోలింగ్ చేయాలని అని సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ తొర్రూరు మండల ఉపాధ్యక్షులు మహేష్, మండల నాయకులు త్రిష, సందీప్, రిషి, మహేష్, ప్రవీణ్, ప్రమోద్, వినోద్ పాల్గొన్నారు.